TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 119 | శుక్రవారం 4 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## కొండా సురేఖను బర్తరఫ్ చేస్తూ

# కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం

తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపిన కొండా సురేఖ ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొండా సురేఖ రాజీనామా చేస్తారా?.. బర్తరఫ్ చేస్తారా? అంటూ కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. సురేఖను బర్తరఫ్ చేసేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఆమోద ముద్ర లభించగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సురేఖను



మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ సిఫారసు లేఖను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు పంపించారు. రాజీనామాకు కొండా సురేఖ అంగీకరించకపోవడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం వేటు వేసింది. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది.



### కమర్షియల్ పైలట్‌గా

## అభినందన్ వర్ధమాన్..

భారత వాయుసేనలో మాజీ గ్రూప్ కెప్టెన్, వీర చక్ర పురస్కార గ్రహీత అభినందన్ వర్ధమాన్ కొత్త కొలువును ఎంచుకున్నారు. గోవాకు చెందిన ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై91లో కమర్షియల్ పైలట్‌గా ఆయన చేరారు. ఆగస్టులోనే ఆయన ఈ ఉద్యోగంలో చేరినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. ఈ నేపథ్యంలో 22 ఏళ్లుగా వాయుసేనలో వివిధ హోదాల్లో పని చేసిన అభినందన్ వర్ధమాన్.. ముందస్తుగానే ఉద్యోగానికి పదవి విరమణ చేశారు. అయితే కొత్త ఉద్యోగంలో చేరికపై ఇప్పటి వరకు ఆయన ఎలాంటి ప్రకటన చేయలేదు. 2019లో ఫిబ్రవరిలో పుల్వామా వద్ద జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించారు.

2



### తమిళనాడు మాజీ సీఎం

## స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఎన్నికల్లో కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన ఓట్ల కౌంటింగ్‌పై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టేసింది. పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని చీఫ్ జస్టిస్ ఎస్‌ఏ ధర్మాధికారి, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో స్టాలిన్‌కు 74,202 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి టీవీకే పార్టీకి చెందిన వీఎస్ బాబు 82,997 ఓట్లతో విజయం సాధించారు.

2



### భారత్‌లో ఏఐ వ్యవస్థ చూస్తే

## సంతోషం కలుగుతోంది: ఎన్విడియా సీఈఓ

ఏఐ రంగంలో ముందువరుసలో నిలిచేందుకు భారత్ త్వరపడాలని, వేగం పెంచాలని మైక్రోప్రాసెసర్‌ల తయారీ సంస్థ ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ సూచించారు.

### ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం

## రేవంత్ పగబట్టారు: హరీశ్ రావు



జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు.

2



2

### ప్లానింగ్ కమిషన్

## వైస్ చైర్మన్ చిన్నారెడ్డిపై వేటు..

తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎపిసోడ్‌కు తెర పడింది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సిఫారసు లేఖను తెలంగాణ గవర్నర్‌కు పంపిన సీఎంవో..

### మంత్రి కొండా సురేఖను

## బర్తరఫ్ చేయడం దారుణం



తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బర్తరఫ్ అంశంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖను బర్తరఫ్ చేయడం అన్యాయమని అన్నారు. పార్టీ అంతర్గత విషయమైనా ఓ బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం దారుణమన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో 'బీఆర్ఎస్ రైతు గర్జన' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారని అన్నారు.

2

### కొండా సురేఖ విషయంలో

## హైకమాండ్ నిర్ణయమే ఫైనల్



2

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అంశంలో పార్టీ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె విషయంలో పార్టీ హైకమాండ్ వద్ద పూర్తి సమాచారం ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.

## డబ్బుల లొల్లి కొండా సురేఖ రాజీనామా వరకు వచ్చింది: రాజాసింగ్

హైదరాబాద్:



కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో.. పడిపోతుందో తెలియట్లేదని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. కొండా సురేఖను సస్పెండ్ చేయాలని అగ్రనేతలు ఢిల్లీలో కూర్చున్నారని అన్నారు. రాజాసింగ్ కొండా సురేఖ విషయంపై రాజాసింగ్ స్పందించారు. ప్రభుత్వం అనిశ్చితి పరిస్థితుల్లో ఉన్నందున అవినీతి చేస్తున్నారని, డబ్బుల లొల్లి కొండా సురేఖ రాజీనామా వరకు వచ్చిందని రాజా సింగ్ ఆరోపణలు చేశారు. కొండా సురేఖను బర్తరఫ్ చేస్తామని అధిష్ఠానం చెప్పిందటని రాజా సింగ్ పేర్కొన్నారు.



2

### పాక్‌లో హిందూ టెంపుల్

## కూల్చివేతపై.. భారత్ ఆందోళన

# కొండా సురేఖను బర్తరఫ్ చేస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపిన కొండా సురేఖ ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొండా సురేఖ రాజీనామా చేస్తారా?.. బర్తరఫ్ చేస్తారా? అంటూ కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. సురేఖను బర్తరఫ్ చేసేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఆమోద ముద్ర లభించగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ సిఫారసు లేఖను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు పంపించారు. రాజీనామాకు కొండా సురేఖ అంగీకరించకపోవడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం వేటు వేసింది. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమించింది. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణిని నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక.. కొండా సురేఖ, చిన్నారెడ్డి విషయంలో ఏఐసీసీ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ క్యాడర్ హర్షం వ్యక్తం చేస్తోంది.





పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరిచే వాళ్ల పట్ల కఠినంగానే ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతున్నారు. పార్టీపై గౌరవం లేనివాళ్లు పార్టీ నుంచి వెళ్లిపోవాలని కాంగ్రెస్ క్యాడర్ చెబుతోంది.

## కమర్షియల్ పైలట్‌గా అభినందన్ వర్ధమాన్..

న్యూఢిల్లీ,

భారత వాయుసేనలో మాజీ గ్రూప్ కెప్టెన్, వీర చక్ర పురస్కార గ్రహీత అభినందన్ వర్ధమాన్ కొత్త కొలువును ఎంచుకున్నారు. గోవాకు చెందిన ప్రాంతీయ విమానయాన సంస్థ ఖీ్91లో కమర్షియల్ పైలట్‌గా ఆయన చేరారు. ఆగస్టులోనే ఆయన ఈ ఉద్యోగంలో చేరినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. ఈ నేపథ్యంలో 22 ఏళ్లుగా వాయుసేనలో వివిధ హోదాల్లో పని చేసిన అభినందన్ వర్ధమాన్.. ముందస్తుగానే ఉద్యోగానికి పదవి విరమణ చేశారు. అయితే కొత్త ఉద్యోగంలో చేరికపై ఇప్పటి వరకు ఆయన ఎలాంటి ప్రకటన చేయలేదు. 2019లో ఫిబ్రవరిలో పుల్వామా వద్ద జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించారు. అందుకు ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో జైషే మహమ్మద్ ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడులు చేసింది. ఈ నేపథ్యంలో పాక్ వైమానిక దళానికి ఎఫ్-16 యుద్ధ విమానం భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించింది. దీనిని తన మిగ్ విమానంతో వింగ్ కమాండర్ అభినందన్ ఆకాశంలోనే ధ్వంసం చేశారు. అదే సమయంలో ఆయన ప్రయాణిస్తున్న ఆ విమానం దెబ్బతింది. ఈ నేపథ్యంలో పారాచూట్ సాయంతో కిందకి దూకారు. దాంతో ఆయన పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగంలో దిగారు. దీంతో అభినందన్‌ను పాక్ సైన్యం చుట్టుముట్టింది. మూడు రోజుల పాటు ఆయనను పాక్ సైన్యం బందీగా ఉంచింది. అభినందన్ వర్ధమాన్‌ను వెం టనే తమకు అప్పగించాలంటూ పాక్‌పై భారత్ తీవ్ర ఒత్తిడి చేసింది. దీంతో ఆయనను భారత్‌కు పాక్ అప్పగించింది. ఈ నేపథ్యంలో అభినందన్ వర్ధమాన్ పేరు దేశవ్యాప్తంగా మారుమ్రోగింది. దేశంలో మూడో అత్యున్నత యుద్ధ పురస్కారం వీరచక్రతో ఆయనను భారత్ ప్రభుత్వం గౌరవించింది.

## తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

ఇంటర్నెట్ డెస్క్:

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఎన్నికల్లో కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన ఓట్ల కౌంటింగ్‌పై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టేసింది. పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని చీఫ్ జస్టిస్ ఎస్ఏ ధర్మాధికారి, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో స్టాలిన్‌కు 74,202 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి టీవీకే పార్టీకి చెందిన వీఎస్ బాబు 82,997 ఓట్లతో విజయం సాధించారు. ఫలితాలపై సందేహాలు వ్యక్తం చేసిన డీఎంకే అధినేత మే7 ఈవీఎంల బర్న్ మెమరీ, మైక్రోకంట్రోలర్ పరిశీలను దరఖాస్తు చేసుకున్నారు. జులై 29న జరిగిన పరిశీలన సందర్భంగా కొన్ని ఈవీఎంలు పనిచేయకపోవడాన్ని స్టాలిన్ గుర్తించారని ఆయన తరఫు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ పేర్కొన్నారు. నిజానిజాలు తెలుసుకునేందుకు నియోజకవర్గంలోని 100 శాతం వీవీప్యాట్‌లను మళ్లీ పరిశీలించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ తరఫున సీనియర్ అడ్వకేట్స్ న్యాయవాదులు జీ రాజగోపాల్, దామా శేషాద్రినాయుడు హాజరయ్యారు. వారు తమ వాదనలు వినిపిస్తూ ఎన్నికల కౌంటింగ్‌పై అభ్యంతరాలను ఈసీఐకి పిటిషన్ ద్వారానే పరిష్కరించాలని చెప్పారు. ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం ఈ పిటిషన్‌ను కొనసాగించే అవకాశం లేదని అన్నారు. ఈ కేసులో ఇటీవలే వాదనలు ముగిశాయి. తాజాగా మద్రాస్ హైకోర్టు మాజీ సీఎం స్టాలిన్ పిటిషన్‌ను కొట్టేసింది.

## భారత్‌లో ఏఐ వ్యవస్థ చూస్తే సంతోషం కలుగుతోంది: ఎన్విడియా సీఈఓ

ఇంటర్నెట్ డెస్క్:

ఏఐ రంగంలో ముందువరుసలో నిలిచేందుకు భారత్ త్వరపడాలని, వేగం పెంచాలని మైక్రోప్రాసెసర్‌ల తయారీ సంస్థ ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ సూచించారు. బలమైన ఐటీ రంగం ఉన్న భారత్‌కు స్థానికంగా ఏఐ ఆర్థికవ్యవస్థ రూపొందించుకునే అవకాశం ఉందని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ రంగంలో తమకంటూ స్థానాన్ని పదిల పరుచుకునేందుకు దేశాలు త్వరపడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఏఐ ఒక కొత్త సాంకేతిక వేదికగా రూపుదిద్దుకుంటోందని చెప్పారు. ఐటీ రంగంలో భారత్ ఇప్పటికే ముందు వరుసలో ఉందని అన్నారు. అయితే, ఏఐ ఓ కొత్త సాంకేతిక వేదిక అని చెప్పారు. ఏఐ రంగాన్ని అందింపుచుకుంటున్న భారతీయ సంస్థలను చూస్తుంటే సంతోషంగా ఉందని కూడా అన్నారు. అయితే, ఏఐ రంగంలో ముందువరుసలో ఉండాలంటే మాత్రం స్పీడు పెంచకతప్పదని స్పష్టం చేశారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ మెడల్ ఆఫ్ ఆనర్‌ను ఇటీవల జెన్సన్ హువాంగ్ స్వీకరించారు. జీపీయూ రంగం అభివృద్ధిలో పాత్రకు గాను ఆయనను ఈ అవార్డు వరించింది. ఈ సందర్భంగా అవార్డు ప్రదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి ఏఐ జమానాలోనూ ఇంజినీరింగ్‌యే ఉన్నతమైన కోర్సు అని వ్యాఖ్యానించారు. ఏఐ రాకతో టెక్ని కల్ వర్క్ తీరుతెన్నులు మారిపోతున్నప్పటికీ తన దృష్టిలో ఇంజినీరింగ్ ఇప్పటికీ ముఖ్యమేనని చెప్పారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు: హరీశ్ రావు

మెదక్,

జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు. మల్లన్నసాగర్ నుంచి 17 కిలో మీటర్ల టన్నెల్ పనులు దీ=హా హయాంలోనే 85 శాతం పూర్తి అయ్యాయని హరీశ్ చెప్పారు. కాళేశ్వరం 18, 19 ప్యాకేజీలతో సింగూరు ప్రాజెక్టు నింపుకోవడానికి ఆనాడు కేసీఆర్ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ నీటిని నిజాం సాగర్‌కు కూడా తీసుకెళ్లేలా ప్లాన్ చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కాలువను గజం కూడా తవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను కట్టలేదని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి అన్నారు. 5 లక్షల ఎకరాలకు నీరు అందించే సంగమేశ్వర బసవేశ్వర పనులను నిలిపివేశారని అన్నారు. హల్దీ ప్రాజెక్టు, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారని తెలిపారు. దుబ్బాకలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను 80 శాతం దీ=హా హయాంలో చేయగా కేవలం 20 శాతం పనులు కూడా ఇంకా పూర్తికాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ డెడ్ స్టోరేజీలకు చేరాయని అన్నారు. 50 కోట్ల రూపాయల నిధులు ఇస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని.. కానీ ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగిపోయిన కాళేశ్వరం పనుల దగ్గర నుంచి సెల్ఫీ తీసి సీఎం రేవంత్ రెడ్డికి పంపించానని.. వెయ్యి రోజుల పాలనలో ఏమేం పనులు ఆగిపోయాయో అవన్నీ సీఎంకి పంపిస్తామని హరీశ్ తెలిపారు. తక్షణమే కాళేశ్వరం కాలువల పనులకు నిధులు విడుదల చేయాలని.. రేవంత్ రెడ్డి కళ్లు తెరిచి సంగమేశ్వర బసవేశ్వర, ఘనపురం ఆనకట్ట ఎత్తు పనులు ప్రారంభించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డిపై వేటు..

### పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు..

హైదరాబాద్:

తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సిఫారసు లేఖను తెలంగాణ గవర్నర్‌కు పంపిన సీఎంవో.. అదే సమయంలో చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చిన్నారెడ్డి స్థానంలో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో, తెలంగాణ రాజకీయాల్లో పెద్దఎత్తున చర్చ మొదలైంది. ఈ నిర్ణయంతో పార్టీ క్రమశిక్షణ లైన్ దాటితే ఎవరినీ ఉపేక్షించేది లేదని అగ్రనాయకత్వం స్పష్టం చేసినట్లయింది.

**చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలేంటి..?**

కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆగస్టు 16వ తేదీన వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంత పార్టీకే చెందిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వాలని రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చెప్పారని చిన్నారెడ్డి అన్నారు. ఆయన వద్ద డబ్బు లేకపోతే మీరే ఖర్చు పెట్టుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. అయితే, పార్టీలోని ఎన్నికల కమిటీ డబ్బులకు ఆశపడి తనకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను అవినీతి పార్టీగా మేఘారెడ్డి మార్చారని మండిపడ్డారు. తన పనులకూ ఆయన అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. తన ఓపిక నశిస్తే మరో జీవన్‌రెడ్డిలా మారి తిరగబడతానని చిన్నారెడ్డి హెచ్చరించారు.

**మేఘారెడ్డి రియాక్షన్..**

తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యాఖ్యలపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నానంటూ చిన్నారెడ్డి చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సర్వే నిర్వహించిందని, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇచ్చిందన్నారు. తాను టికెట్ కోసం నగదు ఇచ్చానని ఆరోపించిన చిన్నారెడ్డి.. ఎవరికి ఇచ్చానో వారి పేర్లను కూడా బయటపెట్టాలని మేఘారెడ్డి సవాల్ చేశారు. 2014, 2018 ఎన్నికల వేళ ఇకపై తాను పోటీ చేయబోనని చిన్నారెడ్డి చెప్పారని, పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని ఆయన చెప్పారన్నారు. చిన్నారెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తూ పార్టీతో పాటు తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని మేఘారెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయడం దారుణం: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్..

నారాయణపేట జిల్లా:

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బర్తరఫ్ అంశంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖను బర్తరఫ్ చేయడం అన్యాయమని అన్నారు. పార్టీ అంతర్గత విషయమైనా ఓ బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం దారుణమన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో 'బీఆర్ఎస్ రైతు గర్జన' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారని అన్నారు. కానీ ఓ బీసీ మహిళపై మాత్రమే చర్యలు తీసుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ మహిళ కాబట్టే మంత్రి పదవి నుంచి సురేఖను తొలగించారని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. అనేక మంది పార్టీ లైన్ దాటినా వారిపై చర్యలు లేవన్నారు. కొంతమంది మంత్రులకు ఒక న్యాయం.. సురేఖకు మరో న్యాయమా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. అనేక మంది మంత్రులపై అవినీతి, కమీషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు వచ్చాయని, వారిపై చర్యలు లేవని మండిపడ్డారు. బీసీలను ఇప్పటికే కాంగ్రెస్ అనేక రకాలుగా మోసం చేసిందని, సురేఖ పట్ల కాంగ్రెస్ కక్షపూరితంగా వ్యవహరించిందని శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు.

## కొండా సురేఖ విషయంలో హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్,

తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అంశంలో పార్టీ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె విషయంలో పార్టీ హైకమాండ్ వద్ద పూర్తి సమాచారం ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణలో ఎవరికీ చోటు ఉంటుందనేది పార్టీ హైకమాండ్ చూసుకుంటుందని తెలిపారు. హైకమాండ్ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని పార్టీ నేతలతోపాటు శ్రేణులకు ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పోరాటం చేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొండా సురేఖ జన్మదినం సందర్భంగా వరంగల్ జిల్లాలోని గీసుకొండలో ఆమె జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఆమె కుమార్తె సుస్మిత పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అవి వైరల్ అయ్యాయి. కొండ సురేఖ కుమార్తె వ్యాఖ్యలపై పార్టీలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కొండా సురేఖకు పార్టీ నోటీసులు జారీ చేసింది. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది. దీంతో క్రమశిక్షణ కమిటీకి కొండా సురేఖ లేఖల ద్వారా వివరణ ఇచ్చారు. అయితే కొండా సురేఖపై పార్టీ అధిష్ఠానం ఆగ్రహంతో ఉందని.. తీవ్ర నిర్ణయం తీసుకుంటుందనే చర్చ నడుస్తోంది. మరో వైపు సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరిస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ కేబినెట్‌లోకి కొత్త వారిని తీసుకుంటారనే చర్చ కూడా నడుస్తుంది. దీంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై విధంగా స్పందించారు.

## పాక్‌లో హిందూ టెంపుల్ కూల్చివేతపై.. భారత్ ఆందోళన

న్యూఢిల్లీ:

పాకిస్తాన్‌లో శతాబ్దాల నాటి హిందూ ఆలయం ధ్వంసం కావడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీల ప్రార్థనా స్థలాలను రక్షించడంలో పాకిస్తాన్ ప్రభుత్వం విఫలమైందని విదేశాంగ శాఖ మండిపడింది. ఘటనపై పూర్తిస్థాయి, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. లాహోర్‌కు సుమారు 130 కిలోమీటర్ల దూరంలోని నరోవల్ జిల్లా సిరాజ్ గ్రామంలో ఉన్న చారిత్రక ఆలయం ఆగస్టు 21న ధ్వంసమైంది. మదర్సా నిర్మాణం కోసం ఆలయాన్ని కావాలనే కూల్చివేశారని స్థానికులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అయితే భారీ వర్షాల కారణంగానే పాత కట్టడం కూలిపోయిందని పాక్ అధికారులు చెబుతున్నారు. ఈ వివాదంపై విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. మైనారిటీల ప్రార్థనా స్థలంపై జరిగిన ఘటనను ఖండించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చారిత్రక కట్టడం నేలమట్టమైందన్న ఆరోపణలపై విచారణ జరపాలని కోరారు. మరోవైపు, ఆలయ కూల్చివేత వెనుక మత ఛాందసవాదుల హస్తం ఉందని పాక్‌లోని మైనారిటీ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## హార్ముజ్ పేరును ట్రంప్ స్ట్రెయిట్ గా మార్చారా!..వైట్ హౌజ్ మ్యాప్, ట్రంప్ వ్యాఖ్యలు.

. ఇరాన్ ,అ మెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో హార్ముజ్ జలసంధిపై ట్రంప్ ప్రకటన, వైట్ హౌజ్ మ్యాప్ లపై ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది. "చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధి ఇప్పుడు మా అధీనంలో ఉంది.. ఇక హార్ముజ్ జలసంధిని ట్రంప్ జలసంధిగా మార్చడమే ఆలస్యం" అని సంచలన వ్యాఖ్యలు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఆయన వ్యాఖ్యలు నిజమన్నట్లుగానే వైట్ హౌజ్ కూడా మ్యాప్ ను కూడా సిద్ధం చేసి షేర్ చేసింది. గతంలో ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పటికీ ఇంత పెద్దచర్చకు రాలేదు. ట్రంప్ మాటలు, వైట్ హౌజ్ చర్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ మారాయి. బుధవారం (సెప్టెంబర్ 2) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ట్రూత్ సోషల్ లో ఓ పోస్ట్ ను షేర్ చేస్తూ.."ఇప్పుడు హార్ముజ్ జలసంది అమెరికా నియంత్రణలో ఉంది కాబట్టి దాని పేరును ట్రంప్ స్ట్రయిట్ గా మార్చాలా.. అమెరికా మాదిరిగానే హాట్ గా ఉంటుంది" అని రాశారుట్రంప్ వ్యాఖ్యలు నిజమన్నట్టుగానే అమెరికా వైట్ హౌజ్ కూడా ఏకంగా మ్యాప్ నే మార్చి ట్రంప్ స్ట్రయిట్ గా చూపించింది. దానికి ఇట్స్ గాట్ ఏ నైస్ రింగ్ టు ఇట్ అని క్యాప్షన్ కూడా ఇచ్చింది.

# పోటీ పరీక్షలపై పట్టు సాధిస్తే.. ఉన్నత కొలువులు సొంతం

## సేవామూర్తుల స్మృతికి స్మారకం

### పెరిక గోపాల్, రాజరత్నం విగ్రహాల ఆవిష్కరణ



**నల్లగొండ, సెప్టెంబర్ 3:**

ప్రజా జీవితంలో విశేష సేవలందించిన మాజీ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కీ.శే. పెరిక గోపాల్, మాజీ ఎమ్మెల్యే కీ.శే. పెరిక రాజరత్నం విగ్రహాలను గురువారం నల్లగొండ ప్రకాశం బజార్ కూరగాయల మార్కెట్ కూడలిలో ఆవిష్కరించారు. 16వ డివిజన్ కార్పొరేటర్ పెరిక స్వాతి వినాయకరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సేవామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా వారి సేవలను భావితరాలకు పరిచయం చేయడం అభినందనీయమన్నారు. పెరిక గోపాల్, పెరిక రాజరత్నం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరారు. కార్పొరేటర్ స్వాతి వినాయకరాజు మాట్లాడుతూ తన మామయ్యలు అందించిన సేవలను స్మరించుకోవడం తమ కుటుంబానికి గర్వకారణమన్నారు. వారి స్ఫూర్తితోనే ప్రజాసేవలో కొనసాగుతున్నానని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ అమీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గురు శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు గుమ్మల మోహన్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, .పెరిక రాజరత్నం కుటుంబ సభ్యులు, కుమారులు పెరిక ఉమామహేశ్వర్ రాజు, పెరిక కరంజయరాజు, పెరిక వినాయకరాజు తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కామ్రేడ్ కామళ్ళ నవీన్ చిరస్మరణీయుడు

### సి పి ఐ (ఎం ఎల్) జిల్లా కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 03 (అన్వేషనేత్రం):**

పేద ప్రజల కోసం కార్మిక హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడిన కామ్రేడ్ కామల్ల నవీన్ ఎప్పటికీ చిరస్మరణీయుడే,ఆయన ఆశించిన సమాజం కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలని సిపిఐ(ఎం-ఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి యం. డేవిడ్ కుమార్ అన్నారు. ఈరోజు సూర్యాపేటలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు కామ్రేడ్ నవీన్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామళ్ళ నవీన్ వెలిదండ గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించి కార్మిక వర్గ హక్కులకోసం, వాళ్ళ జీతభత్యాల పెంపుదల కోసం, శ్రమజీవుల రాజ్యం కోసం తన జీవిత పోరాటాన్ని కొనసాగించటం గొప్ప విషయమని కొనియాడారు. గడ్డిపల్లి కేంద్రంగా అనేక కార్మిక పోరాటాలను నిర్వహించారని, కార్మికులను చైతన్యవంతం చేస్తూ, వర్గ స్పృహను కలిగిస్తూ సంఘం జెండా కింద నిలబడే విధంగా తన కృషిని కొనసాగించారని అన్నారు.ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్క కార్మికుడు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు,పిడియస్యూ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు,పివైఎల్ జిల్లా నాయకులు పోలేబోయిన కిరణ్, దేసోజు మధు, సింహాద్రి, ఉమేష్, నర్సిరెడ్డి, ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ రైలు మరియు రైల్వే కారీడార్ సాధనోద్యమం ఉధృతం చేద్దాం..

### సూర్యాపేట వాణిజ్య వ్యాపార సంఘాలు, స్వచ్ఛశీద సంస్థలు, విద్యా సంస్థలు, పౌర సంఘాల నిర్ణయం..

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :03 ( అన్వేషనేత్రం):**

జాతీయ రహదారికి సమాంతరంగా బుల్లెట్ రైలు మరియు రైల్వే 8కార్డార్ సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగస్వామ్ అవుతూ ఉద్యమాన్ని తీవ్రం చేయాలని సూర్యాపేట పట్టణ వానిజ్య వ్యాపార సంఘాలు, స్వచ్ఛశీద సంస్థలు,విద్యా సంస్థల యాజమాన్యాలు, పౌర సంఘాలు,మీడియా ప్రతినిధులు సంయుక్తంగా నిర్ణయించారు . బుల్లెట్ రైలు మరియు రైల్వే కారీడార్ సాధన పోరాట కమిటీ ఆహ్వానం మేరకు గురువారం సాయంత్రం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటో రియం లో జరిగిన సమావేశం లో నిర్ణయం తీసుకున్నారు. లయన్స్ ఐ హాస్పటల్ ఉపాధ్యక్షులు తోట శ్యామ్ అధ్యక్షత వహించగా పలువురు మాట్లాడుతూ రైల్వే రంగంలో సూర్యాపేట మొదటి నుండి నిర్లక్ష్యం చేయబడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. సమాజ అభివృద్ధి లో ట్రాన్స్పోర్ట్ రంగం కీలకమైనది. అందులో రైల్వే పాత్ర కీలకం అని ఆ రైల్వే సాధనకోసం స్థానికశీగా ఉద్యమశీ తో బాటు ఢిల్లీ జశీతర్మాంత ర్ వద్ద దీక్ష కు సిద్దాం కావాలని నిర్ణయించారు. గురువారం సమావేశంలో పెద్దిరెడ్డి గణేష్,గండూరి శంకర్, సంకినేని గోపాల్ రావు, హరి, పగడాల ఉపేందర్, వజ్జే వీరయ్య,, శ్రీకాకులం రాము పొనుగోటి నిర్మల, ఇరిగికొటేశ్వరి, బండారి రాజా, బెలీదే శ్రీను సాజీద్ ఖాన్, దూలం నగేష్, చీదేటి సత్తిరెడ్డి, విద్యాసాగర్, వజ్జే వీరయ్య, ఎల్ ఐ సి, గంగయ్య, భవాని శ్రీనివాస్, మొరిశెట్టి కోటేశ్వర్ రావు వెంపటిసురేష్, యమా ప్రభాకర్ మాధశాంతయ్య, ఆరుట్ల జానాకిరెడ్డి, రమణచారి, మల్లు నాగార్జున్ రెడ్డి, ధర్మార్జున్, డేవిడ్ కుమార్, చల్లమల నర్సింహా,వెలుగు వనిత, భూపతి రాములు,కర్ణాటి కిషన్,సత్తు నాగయ్య,యాదగిరి రావు మట్టిపల్లి సైదులు పాల్గొన్నారు.



## నల్గొండలో కెరీర్ మార్గదర్శక కార్యక్రమం.. విద్యార్థులకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ సూచనలు

నల్గొండ, సెప్టెంబర్ 3 (అన్వేషనేత్రం ప్రతినిధి ): పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధమైతే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, నాగార్జున ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థి చోల్లేటి ప్రభాకర్ అన్నారు. నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), నల్గొండలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం కెరీర్ మార్గదర్శకత్వం, పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చోల్లేటి ప్రభాకర్ ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్--1, గ్రూప్--2 తదితర పోటీ పరీక్షల అర్హతలు, పరీక్షా విధానం, పాఠ్య ప్రణాళిక, ప్రాథమిక పరీక్ష, ప్రధాన పరీక్ష, మౌఖిక పరీక్ష తదితర దశలను వివరించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదివితే సివిల్ సర్వీసెస్‌తో పాటు వివిధ పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చున్నారు. పోటీ పరీక్షల నిర్వహణలో కాలానుగుణంగా వచ్చిన మార్పులను వివరించిన ఆయన.. 2013 తర్వాత ప్రాథమిక పరీక్షలో ప్రవేశపెట్టిన సీ-శాట్ విధానం, దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత పరీక్షా విధానం, ప్రశ్నల సరళిని అర్థం చేసుకుని



సమయపాలనతో నిరంతరం సాధన చేయాలని సూచించారు. కేవలం డిగ్రీ పూర్తిచేయడానికే పరిమితం కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలు, సివిల్ సర్వీసెస్ వంటి ఉన్నత అవకాశాలను లక్ష్యంగా చేసుకుని ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవడం, రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిణామాలపై అవగాహన పెంచుకోవడం, గత ప్రశ్నపత్రాలను సాధన



చేయడం ద్వారా పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ విద్యాబోధనతో పాటు విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకత్వం, పోటీ పరీక్షలపై అవగాహన కల్పించడం కళాశాల బాధ్యతలో భాగమన్నారు. పూర్వ విద్యార్థి చోల్లేటి ప్రభాకర్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చరిత్ర విభాగాధిపతి డా. బట్టు కిరీటం, అధ్యాపకులు నర్సింగ్ కోటయ్య, హబీబ్, జాజుల దినేష్, నాగరాజు కదిరే, అంకూస్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై పోటీ పరీక్షలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య ఇంట్లో ఏసీబీ దాడులు

### ఆదాయానికి మించిన మించిన ఆస్తులు

### సూర్యాపేట టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య పై (ఏసీబీ) కేసు నమోదు

### రూ.3.54 కోట్ల ఆస్తులు గుర్తింపు.. ఇళ్లు, ప్లాట్లు, భూములు, బంగారం స్వాధీనం

### సూర్యాపేటతో పాటు హైదరాబాద్‌లోని ఇళ్లు, కార్యాలయం సహా 8 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 03 ( అన్వేషనేత్రం ):**

ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి వి. సోమయ్యపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు గురువారం సోమయ్య నివాసం, కార్యాలయంతో పాటు ఆయన బంధువులు, సహచరులకు సంబంధించిన మరో ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.
ఈ మేరకు ఏసీబీ అధికారికంగా వివరాలు వెల్లడించింది.
సోదాల్లో పలు ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలను ఏసీబీ అధికారులు గుర్తించారు. ఇందులో సూర్యాపేట జిల్లాలో 3 ఎకరాల 3 గుంటల వ్యవసాయ భూమి, సూర్యాపేట, హయత్‌నగర్ పరిధిలో ఐదు నివాస ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో ఒక జీం1 భవనం, ఒక జీం2 భవనం, ఒక జీం4 భవనం, ఒక పెంట్‌హౌస్, రెండు గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లు ఉన్నాయి.
అలాగే సూర్యాపేట పరిధిలో ఎనిమిది ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ పేర్కొంది.బంగారం 709 గ్రాములు.. వెండి









1,750 గ్రాములు
సోదాల్లో రూ.4,63,990 నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.13 లక్షల నిల్వలు గుర్తించారు. అదేవిధంగా 709 గ్రాముల బంగారు ఆభరణాలు, 1,750 గ్రాముల వెండి ఆభరణాలు లభించాయి. వీటి విలువ సుమారు రూ.20 లక్షలుగా అంచనా వేశారు.
సోమయ్యకు చెందిన రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలు కూడా గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.25.20 లక్షలుగా అధికారులు పేర్కొన్నారు. ఇంట్లోని గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.11 లక్షలుగా అంచనా వేశారు.
రూ.49 లక్షల గోల్డ్ లోన్ బంగారాన్ని తాకట్టు పెట్టి బ్యాంకు ద్వారా సుమారు రూ.49 లక్షల రుణం పొందినట్లు ఏసీబీ గుర్తించింది. మరిన్ని ఆస్తుల వివరాలపై విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. రూ.3.54 కోట్లుగా ఆస్తుల అంచనా
ఇప్పటివరకు గుర్తించిన ఆస్తులు, నగదు, బంగారం, వాహనాలు తదితరాలను కలిపి సోమయ్యకు సంబంధించిన ఆస్తుల మొత్తం విలువను రూ.3,54,36,490గా ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఆదాయ వనరులతో పోలిస్తే ఆస్తుల విలువపై ఏసీబీ అధికారులు మరింత దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం సోమయ్యను హైదరాబాద్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ వెల్లడించింది.
కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## నేరేడుచర్ల అభ్యాస్ హై స్కూల్ నందు ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నేరేడుచర్ల:- సెప్టెంబర్ 3 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అభ్యాస్ హై స్కూల్ నందు గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు



శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో అందరినీ అలరించడం జరిగింది. శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న విద్యార్థులు ఉట్టి కొట్టి సాంస్కృతిక కార్యక్రమాలలో తమ యొక్క ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శీలం సీతారాం రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల్లో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తమ యొక్క సాంస్కృతిగా కార్యక్రమాల ద్వారా అందర్నీ అలరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రేవంత్ రెడ్డి నాయకత్వంలో 1000 రోజుల్లో మెరుగైన ప్రజా పాలన

### ప్రజా పాలనలో రాష్ట్రంలో మెరుగైన అభివృద్ధి

### టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి


సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 03 ( అన్వేషనేత్రం): కెసిఆర్ కుటుంబ పాలన నుండి విముక్తి పొందిన తెలంగాణ రాష్ట్రం నేడు ప్రజాపాలనలో అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిందని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెయ్యి రోజుల పాలనలో అనేక సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తూ దేశంలోనే అగ్రగా నిలిచిందని అన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనలో 8 లక్షల కోట్ల అప్పులు చేస్తే ఆ అప్పులను కూడా తీరుస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాల అమలు చేస్తుందని ఆయన అన్నారు. వెయ్యి రోజుల పాలనపై తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారని ర్యాలీలు చేస్తున్నారని ఆయన అన్నారు. కానీ రేవంత్ రెడ్డి పాలనపై కేవలం బిఆర్ఎస్ నాయకులు మాత్రమే అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలలో ఇప్పటికే 90% హామీల అమలు చేశామని, త్వరలోనే తప్పకుండా మిగిలిన 10% హామిలు కూడ అమలు చేస్తామని ఆయన చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ , రైతు భరోసా వంటి రైతులకు ఉచిత విద్యుత్ పథకాల కోసం 1,72,000 కోట్లరూపాయలు ఖర్చు చేసిందని అన్నారు. 200 యూనట్ల వరకు ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు.గ్యాస్ సిలిండర్ కు 500 రూపాయలు సబ్సిడీని ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. బిఆర్ ఎస్ పాలనలో నిరుద్యోగ యువతను మోసం చేశారని, ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 72000 ల ఉద్యోగాల నియామకం చేపట్టడంతో పాటుగా 7,427 పోలిసు ఉద్యోగాల భర్తికి నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పారు. సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా 2500 కోట్ల రూపాయల వ్యయంతో 5 లక్షల 18 వేల మంది రోగులకు మెరుగైన వైద్యం అందించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు మాత్రం విద్రోహ దినం, చీకటి పాలన అంటూ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, నాయకులు బైరబోయిన శ్రీనివాస్, పాలగాని కృష్ణ, తండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# డిజిటల్ మోసాలకు కళ్ళెం వేసేదెలా?



భారతదేశంలో ప్రభుత్వ చొరవ, పెరుగుతున్న ఇంటర్నెట్ వినియోగం, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ విప్లవం కారణంగా డిజిటల్ చెల్లింపులు శరవేగంగా పెరిగాయి. డిజిటల్ చెల్లింపులు ప్రారంభం అయి పదేళ్లు పూర్తయింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 201617 ఆర్థిక సంవత్సరంలో యుపిఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025- 26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016 -17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ. 314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం డిజిటల్ లావాదేవీలలో దాదాపు 46 శాతం వాటాతో భారత్ గ్లోబల్ లీడర్‌గా నిలిచింది. ఎన్‌పిసిఐ ప్రవేశపెట్టిన యుపిఐ వ్యవస్థ ద్వారా స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు, క్షణాల్లో ఉచితంగా డబ్బులు పంపే సౌలభ్యం లభించింది. 2024 2025 మధ్య కాలంలోనే దేశంలో యుపిఐ క్యూఆర్ కోడ్‌ల సంఖ్య 321 మిలియన్ల నుండి 678 మిలియన్లకు పెరిగింది. కూరగాయలు, టీ, చిన్న వస్తువుల కొనుగోలు వంటి రోజువారీ అవసరాలకు కూడా ప్రజలు యుపిఐని అలవాటు చేసుకున్నారు. దీనివల్ల సగటు లావాదేవీ విలువ తగ్గుతూ వస్తోంది. డిజిటల్ ఇండియా ఉద్యమంలో భాగంగా నగదు రహిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు ప్రజల్లో అవగాహనను పెంచాయి. 2016 నోట్ల రద్దు డిజిటల్ చెల్లింపులకు పునాది వేయగా, కొవిడ్-19 మహమ్మారి సమయంలో వైరస్ భయంతో ప్రజలు కాంటాక్ట్‌లెస్ చెల్లింపుల వైపు మొగ్గుచూపడం వల్ల ఈ రంగానికి ఊపు వచ్చింది. భారతదేశంలో డిజిటల్ లావాదేవీల వినియోగం విస్తృతంగా పెరగడంతో, ఫిషింగ్, విషింగ్ మోసాల సంఖ్య కూడా పెరిగింది. మోసగాళ్లు బ్యాంకు కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లుగా నటిస్తూ, ఖాతాను యాక్టివ్‌గా ఉంచుకోవడానికి అమాయక వినియోగదారులను ఆన్‌లైన్‌లో వారి ఎలక్ట్రానిక్ నో-యువర్ -కస్టమర్‌ను పూర్తి చేయమని లేదా అప్‌డేట్ చేయమని ఒప్పించి విషింగ్ మోసాలకు పాల్పడతారని గ్రహించండి. మీ పిన్... మీ పర్సనల్ ఐడెంటిఫికేషన్ నెంబర్ అంటే పిన్, ఒటిపిలను ఎవరికీ చెప్పకూడదు. మీ బ్యాంక్ ఖాతా యుపిఐ పిన్, ఎటిఎం పిన్ లేదా మీ మొబైల్‌కు వచ్చే ఒటిపిలను ఎవరితోనూ పంచుకూడదు. బ్యాంక్ అధికారులు లేదా కస్టమర్ కేర్ ప్రతినిధులు సైతం వీటిని ఎప్పటికీ అడగరని గుర్తుంచుకోండి. ఎవరో మీకు ఫోన్ చేసి మీ రహస్య సమాచారాన్ని అడిగితే మాత్రం మీరు అప్రమత్తంగా ఉండాలి. వీటితోపాటు అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండాలి. మనలో ఎక్కువ శాతం మంది ఎదుర్కొనే ఇబ్బంది ఇది. 'మీకు లాటరీ తగిలింది', 'మీ విద్యుత్ బిల్లు అప్‌డేట్ చేయకపోతే కరెంట్ కట్ అవుతుంది' లేదా 'మీ బ్యాంక్ ఖాతా బ్లాక్ అయింది' అంటూ వచ్చే ఎస్ఎంఎస్, ఇ మెయిల్స్ లేదా వాట్సాప్ సందేశాలలోని లింకులను అస్సలు క్లిక్ చేయవద్దు. ఎపిఐ పేరుతో అపరిచిత వ్యక్తులనుంచి వచ్చే మెసేజ్‌ల జోలికి పోవద్దు. యుపిఐ ద్వారా ఎవరికైనా డబ్బులు పంపడానికి మాత్రమే పిన్ నంబర్ ఎంటర్ చేయాలి. ఎవరైనా మీకు డబ్బులు పంపుతున్నామని చెప్పి, మిమ్మల్ని పిన్ నంబర్ ఎంటర్ చేయమని అడిగితే అది వంద శాతం మోసమే. ఎందుకంటే మీరు పిన్ నెంబర్ ఎంటర్ చేస్తే మీ ఖాతా ఖాళీ అవుతుందని నమ్మండి. ఎవరైనా పంపిన క్యూఆర్ కోడ్‌ని మీరు స్కాన్ చేస్తే మీ డబ్బులు హుష్‌కాకి అయిపోతాయి. గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ వంటి అధీకృత సంస్థల నుండి మాత్రమే బ్యాంకింగ్, డిజిటల్ పేమెంట్ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి. తెలియని వెబ్‌సైట్ల నుండి యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దు. ఇటీవలి కాలంలో కొంతమంది వ్యక్తులు కొత్త టెక్నిక్స్ వాడుతున్నారు. ఎనీడెస్క్ మాటలు నమ్మి మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయవద్దు. వీటి ద్వారా మోసగాళ్లు మీ ఫోన్ స్క్రీన్‌ను చూస్తూ మీ బ్యాంక్ వివరాలను దొంగిలిస్తారు. మీకు తెలియకుండా మీ డేటా కాజేసి మీ బ్యాంకు ఖాతాను కొల్లగొట్టేస్తారు. మీ చెల్లింపు యాప్‌లకు, మొబైల్‌కు సులభంగా ఊహించలేని బలమైన పాస్‌వర్డ్‌లను వాడాలి. అక్షరాలు, నంబర్లు, స్పెషల్ క్యారెక్టర్ల కలయికతో బలమైన పాస్‌వర్డ్‌లు, పిన్‌లు సెట్ చేసుకోండి. వీలైతే ఫింగర్‌ప్రింట్ లేదా ఫేస్ లాక్ వంటి బయోమెట్రిక్ భద్రతను ఆన్ చేసుకోండి. ఇవి మీ బ్యాంకింగ్ లావాదేవీలను సేఫ్‌గా ఉంచుతుంది. మీరు ఎక్కువగా డిజిటల్ చెల్లింపులు చేస్తుంటే.. మీకు ఏదైనా సాంకేతిక సాయం అవసరం అవుతుంది. ఏదైనా బ్యాంక్ లేదా పేమెంట్ యాప్ కస్టమర్ కేర్ నంబర్ కావాలంటే గూగుల్‌లో వెతకడం సురక్షితం కాదు. సైబర్ నేరగాళ్లు గూగుల్‌లో నకిలీ నంబర్లను ఉంచుతారు. ఎల్లప్పుడూ సదరు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్‌లో ఉన్న నంబర్లను మాత్రమే సంప్రదించండి. గూగుల్‌లో వెతికితే మాత్రం మీకు బ్యాంకింగ్ పేరుతో కేటుగాళ్ళు కొత్త నెంబర్లను ఇచ్చి మోసం చేస్తారు. ూశ్రీంశీ =ఘుం - లయ తప్పిన హిమాలయం మీ బ్యాంక్ ఖాతా నుండి జరిగే ప్రతి లావాదేవీకి వచ్చే ఎస్ఎంఎస్ అలర్ట్‌ను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండండి. మీ అనుమతి లేకుండా ఏదైనా డబ్బు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే బ్యాంక్‌కు ఫిర్యాదు చేయండి. ఎవరైనా ఫోన్ అడిగితే ఇవ్వకండి.. మీ ఫోన్ ద్వారా, మీ పేమెంట్ యాప్‌లనుంచి డబ్బు కొట్టేసే ప్రమాదం ఉందని గ్రహించండి. తెలియని వ్యక్తులు పంపే క్యూఆర్ కోడ్‌లను అసలు స్కాన్ చేయవద్దు.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గొళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్‌వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

## ప్రజా పాలన సంబరాలు




**అన్వేషనేత్రం నాగార్జునసాగర్ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి. ఈ సందర్భంగా 3వ తేదీన అన్ని మండలాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలలో ప్రచారం పెద్ద ఎత్తున ర్యాలీలు,సమావేశాలు ఏర్పాటు చేసి సంబరాలు చేయాలి. 4 కానీ 5 తేదీలలో తప్పకుండా మండల కేంద్రాలలో సభలు,ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహించాలి. ఈ విషయాలను మండలాధ్యక్షులు,కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కార్యక్రమాలు పెద్ద ఎత్తున విజయవంతం అయ్యేలా చూడాలి స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**అన్వేషనేత్రం,యాదాద్రి భువనగిరి :**

ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల





అయిలయ్య. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో ఆత్మ కమిటీ (గూహీూ) చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి బీర్ల అనిత గారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ ఏనగండ్ల సుధాకర్ గారు మరియు డైరెక్టర్లను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను ఘనంగా సన్మానించి, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ...వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఆత్మ కమిటీలు కీలకపాత్ర పోషించాలి. ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సేవలు పూర్తిస్థాయిలో చేరేలా కమిటీ సభ్యులు కృషి చేయాలి. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలి. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎనగండ్ల సుధాకర్ గారితో పాటు నూతన డైరెక్టర్లందరికీ అభినందనలు. తమపై ప్రభుత్వం, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో పనిచేయాలి. ఆలేరు నియోజకవర్గాన్ని వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరం సమన్వయంతో పనిచేద్దాం" అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి, అర్హులైన ప్రతి రైతుకు వాటి ప్రయోజనాలు



అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ నూతన చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతు ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన -- 1000 రోజుల సంబరాలు





**అన్వేషనేత్రం, నందికొండ :**

కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పగడాల నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా చైర్మన్ మానస సుమన్ గారు, వైస్ చైర్మన్ రాజప్రసాద్ గారు పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సైనికులు, కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రజా పాలన 1000 రోజుల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రజల కోసం -- ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగాలి.

## బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లోకి పలు కుటుంబాలు

**అన్వేషణేత్రం, పీఏ పల్లి :**

మండల పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పీఏ పల్లి మండలం అజ్మాపురం కొట్టాలగడ్డ తండాలో భారీ చేరికలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరిక పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే బాలు నాయక్ పీఏ పల్లి: పీఏ పల్లి మండలం అజ్మాపురం గ్రామ పరిధిలోని కొట్టాలగడ్డ తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, తమ సమస్యలను పట్టించుకునే నాయకుడు కూడా లేకపోయేవారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ






పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. తమ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ కొట్టాలగడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అందరూ ఐక్యతతో, సమన్వయంతో పనిచేసినప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన పలు కుటుంబాల ప్రతినిధులు జాటావత్ మోహన్, కత్తుల రవీందర్, కత్తుల అరుణ, జటావత్ రేణుక, జటావత్ శ్రీరామ్, జటావత్ లలిత, జటావత్ బాబురావు, జటావత్ చిట్టి, జటావత్ రాము, జటావత్ సింధు, జటావత్ జై రామ్, జటావత్ రోజా, తదితరులు ఎమ్మెల్యే బాలు నాయక్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయొక్క కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు బిక్కు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్నాయిల ఉమామహేశ్వర్, శివర్ల శ్రీనయ్య, సుక్కు నాయక్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**అన్వేషణేత్రం, హైదరాబాద్:**


డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ పనులపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, సీఈలు బీవీ రావు, ధర్మారెడ్డి, రాజేందర్, నర్సింగా రావు, రాజేశ్వర్ రెడ్డి, వనజ తదితర అధికారులు



పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న రోడ్లు, భవనాల అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన కొత్త ప్రాజెక్టులు, పనుల నాణ్యత, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసే అంశాలపై మంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు, రాష్ట్రంలో రోడ్ల మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేసి, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



## ప్రజా పాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత




**అన్వేషనేత్రం, హైదరాబాద్ :**

రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఒక మహిళకు ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ పదవి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న గారి ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు పెద్ద పీట
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రివర్గం, కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో మహిళలకు దక్కని అవకాశాలు.

## రూ. 620 కోట్ల వ్యయంతో సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**అన్వేషనేత్రం, హైదరాబాద్ :**



హైదరాబాద్ నగరంలో అత్యంత కీలకమైన చంచల్‌గూడ--సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఫ్లైఓవర్ డిజైన్లకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను పరిశీలించిన అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ఓపెన్ టాప్ జీపులో ప్రయాణిస్తూ ఫ్లైఓవర్‌ను పరిశీలించారు. రూ. 620 కోట్ల వ్యయంతో 3.2 కిలోమీటర్ల పొడవున నిర్మించిన ఈ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, మహమ్మద్ అజారుద్దీన్ గారు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, వేం నరేందర్ రెడ్డి గారు, అసదుద్దీన్ ఓవైసీ గారు, కె. రఘువీర్ రెడ్డి గారు, స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా గారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## కులగణనపై వెనక్కి తగ్గితే దేశవ్యాప్త పోరాటం

**బీసీలకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేస్తోంది: జాజుల శ్రీనివాస్‌గౌడ్**

నల్లగొండ, సెప్టెంబర్ 3 (అన్వేషనేత్రం ప్రతినిధి): బీసీ కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో తగిన రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. నల్లగొండలోని బీసీ సంక్షేమ భవన్‌లో బీసీ కులగణన అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీల సంక్షేమం కోసం పనిచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తయినా బీసీలకు చెప్పుకోదగిన న్యాయం చేయలేదని ఆరోపించారు. బీసీలను ఓబీసీలుగా గుర్తించి దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన నిర్వహిస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. దేశంలో బీసీలు ఉత్పత్తి కులాలుగా కీలక పాత్ర పోషిస్తున్నారని, దేశ జనాభాలో సుమారు 80 శాతం మంది వివిధ ఉత్పత్తి వృత్తులతో అనుబంధం ఉన్న కులాలకు చెందినవారేనని పేర్కొన్నారు. దేశ సంపద సృష్టిలో బీసీల శ్రమకు ప్రధాన పాత్ర ఉందని, వ్యవసాయం, చేతివృత్తులు, కులవృత్తులు, పారిశ్రామిక రంగాలతో పాటు అనేక ఉత్పత్తి రంగాల్లో వారి కృషి కీలకమన్నారు. బీసీ కులాల్లో 136 కులాలు ఉన్నాయని, వివిధ రాష్ట్రాల్లో ఆయా కులాలకు భిన్నమైన పేర్లు, గుర్తింపులు ఉన్నందున దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన నిర్వహించడం అత్యవసరమని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కులగణన ద్వారా బీసీల వాస్తవ జనాభాతో పాటు వారి సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులు స్పష్టమవుతాయని తెలిపారు. కులగణన లేకపోవడంతో బీసీలు రాజకీయంగా, విద్య, ఉద్యోగాలు, పదోన్నతులు తదితర రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



29 రాష్ట్రాల్లో ఉద్యమ కార్యాచరణ

కులగణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. 29 రాష్ట్రాల్లో ఉద్యమ కార్యాచరణను రూపొందించి బీసీ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అవసరమైతే దేశవ్యాప్త ఉద్యమం చేపట్టి పార్లమెంట్ ముట్టడికి కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. బీసీల హక్కుల సాధన కోసం బీజేపీ ప్రభుత్వంపై తిరుగుబాటు ఉద్యమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. మండల్ కమిషన్ సిఫారసుల అమలు కోసం దేశంలో బీసీ ఉద్యమం ఉధృతంగా సాగిన సమయంలో బీజేపీ కమండల్ ఉద్యమాన్ని తెరపైకి తీసుకువచ్చి బీసీ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నించిందని శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ప్రస్తుతం కూడా అదే తరహాలో కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. బీసీల సమగ్ర కులగణన నిర్వహించి, జనాభా ప్రాతిపదికన వారికి హక్కులు, రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, నేర్లకంటి కాషయ్య, నేలపట్ల సత్యనారాయణ, శ్రీనివాస్ ముదిరాజ్, కంది సూర్యనారాయణ, నల్లసోమ మల్లయ్య, కాశయ్య, వాడపల్లి సాయిబాబా, కేశబోయిన శంకర్‌గౌడ్‌తో పాటు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజరత్నం విగ్రహం ఆవిష్కరణ



అన్వేషనేత్రం,హైదరాబాద్:

పెరిక గోపాల్ రాజా రత్నం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ మహ్మద్ ఇంతియాజ్ అలీ, కో-ఆప్షన్ జమాల్ క్వాద్రి పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి







అన్వేషనేత్రం,నార్కెట్పల్లి :

నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన ఉద్దీపణ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మనస పుత్రిక ఉద్దీపణ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఫౌండేషన్ వైస్ చైర్మన్ శ్రీమతి వేముల పుష్పక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉద్దీపణ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేయడంతో పాటు ఆపరేషన్లు చేయిస్తామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్యులు గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిట్యాల పట్టణంలో నూతన బీఎంసీ ప్రారంభోత్సవం

అన్వేషనేత్రం,చిట్యాల :

పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి,పాల ఉత్పత్తి రంగం బలోపేతమే లక్ష్యంగా నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల పట్టణంలో విజయా తెలంగాణ - సింప్లీ థీ బెస్ట్ ఆధ్వర్యంలో నూతన బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ (దీవీజ)ను ప్రభుత్వం విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ప్రేమ్ కరణ్ రెడ్డి గారు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ శ్రీ గీతా రమేష్ గారు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, సంఘం సభ్యులు మరియు అధికారులతో కలిసి ప్రారంభించిన



తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి. ఈ నూతన బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ ద్వారా పాడి రైతులకు మెరుగైన పాల సేకరణ, శీతలీకరణ, నిల్వ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. తద్వారా రైతులకు మేలు చేకూరడంతో పాటు పాల నాణ్యతను కాపాడేందుకు, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు దోహదపడుతుంది. పాడి రైతుల సంక్షేమం, వారి ఆర్థిక అభివృద్ధి, పాల పరిశ్రమ పురోగతే లక్ష్యంగా విజయ తెలంగాణ డెయిరీ నిరంతరం కృషి చేస్తుందని గుత్తా అమిత్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.



# దేశంలోనే సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత-ప్రభుత్వ వీప్ వేముల వీరేశం

అన్వేషనేత్రం, నకిరేకల్ :



నూతన స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నకిరేకల్ పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ మున్సిపాలిటీ, మండలానికి సంబంధించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ నెల 5వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నకిరేకల్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవం జరగనున్నట్లు తెలిపారు. అలాగే ఇళ్లు లేని నిరుపేదలకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వారి సొంతింటి కలను సాకారం చేస్తామని, పలు ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలకు కూడా శంకుస్థాపనలు చేయనున్నట్లు వెల్లడించారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా బియ్యం తీసుకునే వెసులుబాటు ఉంటుందని, దేశంలోనే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 1000 రోజుల కాలంలోనే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృదే నా లక్ష్యం

మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రబాగాన నిలపడమే లక్ష్యాంగా పని చేస్తున్న....

ఉమ్మడి జిల్లాలో అత్యధిక నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు.....

రాయగూడెం ప్రజలు ఎల్లప్పుడూ నా వెంటే ఉన్నారు.....

రాయగూడెం గ్రామంపై నాకు ప్రత్యేక ప్రేమ ఉంది...

త్వరలోనే రాయగూడెం గ్రామానికి గ్రామ పంచాయతీ భవనం, వివో భవనం మంజూరు....

రాయగూడెం గ్రామానికి కావాల్సిన అన్ని పనులు చేసే బాధ్యత నాది

అన్వేషనేత్రం,హైదరాబాద్ :







రాయగూడెం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం కాషాగూడెం గ్రామంలో 19లక్షలతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను మరియు చిన్న కాషాగూడెం, కాషాగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. అలాగే బాలాజీ తండాలో 13లక్షల సిసి రోడ్డు మరియు రాయగూడెం గ్రామంలో 22లక్షల సిసి రోడ్లను, ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి గోదావరి జలాలు తీసుకురావాలని దేవాదుల ఎత్తిపోతల పథకం ప్రారంభించానని నేడు అదే దేవాదుల ఉమ్మడి వరంగల్ జిల్లాకు సాగు నీరు, త్రాగు నీరు అందిస్తుందని తెలిపారు. దేవాదుల ద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరు అందడంతో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయని అన్నారు. రాయగూడెం గ్రామానికి కాలువ మారమ్మత్తు పనులు చేయించి సాగు నీరు తీసుకువచ్చానని తెలిపారు. ఆనాడు మంత్రిగా ఉన్నప్పుడు తాటికాయల క్రాస్ నుండి రాయగూడెం మీదుగా మల్లికుదుర్ల వరకు మెదటి సారి బిటీ రోడ్డు వేసింది నేనే నని మళ్ళీ నేను ఎమ్మెల్యే అయిన తర్వాతనే అదే రోడ్డును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాయగూడెం గ్రామంలో మొట్ట మొదటి సారి మహిళసంఘాల ఆధ్వర్యంలో మహిళలతో సిసి రోడ్లు వేయించానని చెప్పారు. ఇప్పటికే రాయగూడెం గ్రామానికి 13ఇందిరమ్మ ఇండ్లు 25లక్షల సిసి రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాయగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఆతి త్వరలోనే గ్రామ పంచాయతీ నిర్మాణానికి 20లక్షలు మంజూరు చేస్తానని అలాగే వివో భవన నిర్మాణానికి 10లక్షలు మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లతో పాటు మరో 20లక్షల సిసి రోడ్లు మంజూరు చేస్తానని తెలిపారు. రాయగూడెం గ్రామం మొదటి నుండి నా వెంటే ఉందని అందుకే రాయగూడెం గ్రామంపై ప్రత్యేక అభిమానం ఉందని, రాయగూడెం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాలస్వామి, సత్తార్, మహేష్, వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఘనంగా 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు

ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

-- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

అన్వేషనేత్రం,యాదాద్రి భువనగిరి :



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజా పాలన 1000 రోజుల సంబరాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యాదాద్రి డీసీసీ అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య గారి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం గత 1000 రోజులుగా ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాల ద్వారా రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం అందుతోందని అన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని బీర్ల అయిలయ్య గారు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు. ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని గుర్తించి, నిధులు సమకూర్చి, పనులను వేగంగా పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలే ప్రజా ప్రభుత్వానికి అసలైన బ్రాండ్ అంబాసిడర్లని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింత పెంచుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎం సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ప్రభుత్వ వీపు వేముల వీరేశం





**అన్వేషనేత్రం,హైదరాబాద్:**

సెప్టెంబర్ 05 న నకిరేకల్ కు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సభ ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గంకు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న నేపథ్యంలో, పట్టణం మినీ స్టేడియంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా సభ ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు,వేదిక నిర్మాణం,ప్రజలకు కల్పించాల్సిన తాగునీరు, పార్కింగ్,భద్రత, విద్యుత్ సౌకర్యం తదితర అంశాలపై సంబంధిత అధికారులకు, మున్సిపల్, పోలీస్,ఆర్ అండ్ బి శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. భారీ సంఖ్యలో ప్రజలు,కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారుల్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ..ఎమ్మెల్యే మందుల సామేలు





**అన్వేషణేత్రం, హైదరాబాద్ :**

అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్రేషన్ కార్డుల పంపిణీ.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు తుంగతుర్తి,నూతనకల్,మద్దిరాల, జాజిరెడ్డిగూడెం,నాగారం, తిరుమలగిరి మండలాలకు చెందిన ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ డిజిటల్ కార్డులతో రేషన్ సరుకులు పంపిణీ మరింత సులభంగా అవుతుందని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డి మృతదేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే మందుల సామేలు

**అన్వేషనేత్రం, హైదరాబాద్:**

సూర్యాపేట జిల్లా కందగట్ల గ్రామం లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మామగారైన ధర్మారెడ్డి మరణించాగా వారి ప్రార్ధివ దేహానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# సోమయ్య యాదవ్ చిత్రపటానికి నివాళులు .. ఎమ్మెల్యే మందుల సామేలు



**అన్వేషనేత్రం, తుంగతుర్తి :**

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డి గూడెం మండలంలోని కోడూరు గ్రామంలో తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ బావ సర్పంచ్ వల్లపు అవిలమ్మ భర్త కీ.శే.వల్లపు సోమయ్య యాదవ్ మరణించిగా సమాచార మేరకు ఎమ్మెల్యే మందుల సామేలు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అంతర్గత పోరులో ఉనికి కాపాడుకునేందుకే కాంగ్రెస్ పై బీజేపీ నేతల విమర్శలు

**తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో ప్రధానమంత్రి మోదీని నిలదీయాలి**

**కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**అన్వేషనేత్రం,హైదరాబాద్ :**

తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలో నెలకొన్న అంతర్గత పోరులో ఉనికిని కాపాడుకోవడానికి ఒకరిని మించి ఒకరు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. నిజంగా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలపై బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని నిలదీయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు ఏ విధంగా మంజూరు అవుతున్నాయో తెలంగాణ విషయంలో ఎందుకు అదే విధానం అమలు కావడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే తమ ఉనికిని



కాపాడుకోగలమని, పార్టీ అధిష్టానం తమను గుర్తిస్తుందని భావించడం సరికాదన్నారు.ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన బీజేపీ నేతలు కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా తెలంగాణ హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు.గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ, పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు సాగుతోందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 13 సంవత్సరాలు అవుతున్నప్పటికీ తెలంగాణకు రావాల్సిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి అన్నారు.ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటాలో తెలంగాణకు న్యాయం జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు.రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో పెద్ద మొత్తంలో ఆదాయం కేంద్రానికి వెళ్తున్నప్పటికీ, తిరిగి రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్,నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్‌కు సంబంధించిన అంశాలు సహా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అన్ని పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్రం వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర హక్కులను సాధించడంలో బీజేపీ నేతలు ముందుకు రావాలని, అవసరమైతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని మంత్రి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు.. తెలంగాణ కోసం ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని ప్రశ్నించండి. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడే దమ్ము చూపించండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ నేతలకు సవాల్ విసిరారు.

# డ్రైనేజ్ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి

**అన్వేషనేత్రం, హైదరాబాద్ :**

ఫిలింనగర్ డివిజన్ లోనీ రోడ్ నెంబర్ 7,రోడ్డు నం 9 అంబేద్కర్ నగర్ బస్తీ అద్యక్షురాలు మంజుల విన్నపం మేరకు జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరి రమేష్ వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డితో కలిసి బస్తీలో డ్రైనేజీ సమస్యలను వివరించడం జరిగింది,అదే విధంగా బస్తీలో ఉన్న నీటి సమస్యను తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా అధికారరులు సమస్య తెలుసుకొని వెంటనే నూతన డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభిస్తాం అని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు విజయ రావు, ఎం.ప్రసాద్,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.





# రవీంద్రకుమార్ ఆరోపణలు అర్ధరహితం.. కల్పితాలు

**ఎమ్మెల్యే బాలు నాయక్‌ను విమర్శించే నైతిక హక్కు రవీంద్రకుమార్‌కు లేదు**

**ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం.. రవీంద్రకుమార్ సిద్ధమా?**

**పీఏ పల్లి అభివృద్ధిపై ఆధారాలతో చర్చకు కాంగ్రెస్ సవాల్**

**-- పీఏ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి**

**అన్వేషనేత్రం,అంగడిపేట ఎక్స్‌రోడ్డు :**

దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పై మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ చేసిన ఆరోపణలు పూర్తిగా అర్థరహితమైనవి, నిరాధారమైనవి, కల్పితమైనవని పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి అన్నారు.గురువారం అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత పార్టీలో అంతర్గత విభేదాలు, వ్యతిరేకత పెరుగుతుండటంతో రాజకీయ అసహనంతో రవీంద్రకుమార్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే బాలు నాయక్‌పై ఇష్టారీతిన మాట్లాడుతున్నారని సతీష్‌రెడ్డి విమర్శించారు. ముందుగా తన పార్టీలో నెలకొన్న పరిస్థితులను




చక్కదిద్దుకోవాలని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడాలని సూచించారు.

కాంగ్రెస్ అండతో ఎదిగి.. అదే పార్టీపై విమర్శలా?

తన రాజకీయ ఎదుగుదలకు కాంగ్రెస్ పార్టీ కూడా ఒక దశలో అండగా నిలిచిన విషయాన్ని రవీంద్రకుమార్ మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తనకు రాజకీయంగా అవకాశం కల్పించిన పార్టీనే ఇప్పుడు విమర్శించడం ఆయన రాజకీయ కృతజ్ఞతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు.తన రాజకీయ జీవితంలో సాధారణ కార్యకర్తలకు ఎంతమేరకు అండగా నిలిచారో రవీంద్రకుమార్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే బాలు నాయక్ అని తెలిపారు.

ఉత్తర్వులు తేవడం వేరు.. పనులు పూర్తి చేయడం వేరు

ఎన్నికలకు ముందు కొన్ని ఉత్తర్వులు, అనుమతులు తీసుకురావడాన్ని తానే అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. ఉత్తర్వులు తీసుకురావడం ఒక ప్రక్రియ అయితే.. వాటిని అమలు చేసి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మరో ప్రక్రియ అని స్పష్టం చేశారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని, వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపిస్తున్నాయని అన్నారు.

ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం.. మీరు సిద్ధమా?

ఎమ్మెల్యే బాలు నాయక్ ఆస్తుల గురించి మాట్లాడుతున్న రవీంద్రకుమార్ ముందుగా తన ఆస్తుల వివరాలతో బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ చేశారు."మీరు సిద్ధమైతే.. మేమూ సిద్ధమే. వేదిక మీరు నిర్ణయించండి.. బహిరంగ చర్చకు మేము వస్తాం" అని నెర్మటి సతీష్‌రెడ్డి స్పష్టం చేశారు.ఎమ్మెల్యే బాలు నాయక్ వ్యక్తిగత జీవితాన్ని రాజకీయ విమర్శలకు ఉపయోగించడం సరికాదన్నారు. రాజకీయాల్లో విధానాలు, అభివృద్ధి పనులపై విమర్శలు చేయవచ్చుగానీ వ్యక్తిగత అంశాలను లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.

పీఏ పల్లి అభివృద్ధిపై ఆధారాలతో చర్చకు సిద్ధం

పీఏ పల్లి మండలానికి గతంలో తాను తీసుకొచ్చిన ఉత్తర్వులు, అనుమతులను రవీంద్రకుమార్ బహిరంగంగా చూపించాలని, తాము కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, ఆధారాలతో చర్చకు సిద్ధంగా ఉన్నామని సతీష్‌రెడ్డి తెలిపారు.

23 ప్రధాన రహదారులు.. అభివృద్ధికి నిదర్శనం

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పీఏ పల్లి మండలంలో అనేక గ్రామాలను కలుపుతూ ప్రధాన రహదారి పనులు చేపట్టామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.


# విధ్వంసం నుండి వికాసం

వైపు..1000 రోజుల ప్రజాపాలన..
ఆహార భద్రతకు భరోసా..
సామాజిక భద్రతకు అండ.
ఇదే ప్రజా పాలన లక్ష్యం..
ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం..
3.38 కోట్ల మందికి ఆహార భద్రత..




నాణ్యమైన సన్నబియ్యం పంపిణీతో దేశానికే తెలంగాణ కొత్త నమూనా..
పారదర్శక, సులభమైన సేవల కోసం స్మార్ట్ రేషన్ కార్డులు.
కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు..
మొత్తంగా 43 లక్షలకుపైగా మందికి సామాజిక భద్రతా పింఛన్లు..

మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



# ఇంగ్లండ్ పర్యటనలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన

ఇంగ్లండ్ పర్యటనలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. మూడు టెస్టల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన పాకిస్థాన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఘోర పరాజయాలను మూటగట్టుకుంది. ఇంగ్లండ్‌కు కనీస పోటీ ఇవ్వలేకపోయింది. తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 103 పరుగుల తేడాతో చిత్తయిన పాకిస్థాన్.. తాజాగా లార్డ్స్ టెస్ట్‌లో 194 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.దాంతో మూడు టెస్టల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 0-2తో కోల్పోయింది. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. పాకిస్థాన్‌తో పాటు ఇంగ్లండ్ కూడా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరలేని పరిస్థితి నెలకొంది. ఈ పరాజయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. మహమ్మద్ రిజ్వాన్‌తో పాటు ఇమామ్ ఉల్ హక్‌ను జట్టు నుంచి తప్పించి పాకిస్థాన్‌కు పంపించాలని నిర్ణయించిందని జియో న్యూస్ పేర్కొంది. ఈ వరుస పరాజయాల నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైలెవెల్ మీటింగ్ నిర్వహించిందని కూడా తెలిపింది. ఈ సమావేశంలో పీసీబీ ఛైర్మన్ మోహ్‌సిన్ నఖ్వీ, సీఓఓ సుమైర్ అహ్మద్, పీఎస్ఎల్ సీఈఓ సల్మాన్ నజీర్, సీనియర్ సెలెక్టర్ అకీబ్ జావెద్, పరిమిత ఓవర్ల హెడ్ కోచ్ మైక్ హెస్సెన్ హాజరయ్యారని పేర్కొంది. ఇమ్రాన్ ఖాన్ కుమారుల ఇంటర్వ్యూ కంటే పాకిస్థాన్ ఘోర పరాజయాలే తీవ్ర అసంతృప్తికి గురి చేశాయని పీసీబీ ఛైర్మెన్ అన్నట్లు బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. 'రెండో టెస్టు సందర్భంగా స్కై స్పోర్ట్స్‌లో ఇమ్రాన్ ఖాన్ కుమారుల ఇంటర్వ్యూ ప్రసారం కావడం కూడా అధికార వర్గాలను కలవరపెట్టింది. కానీ అన్నింటికన్నా ఎక్కువగా.. మీడియాలో పాకిస్తాన్ జట్టును చిత్రీకరించిన తీరు, వారి ప్రదర్శనే ఆందోళన కలిగించాయి. ఇమామ్ తీవ్ర చిక్కుల్లో ఉన్నాడు. అతని స్థానంలో అబ్దుల్లా ఫజల్ జట్టులో చేరుతాడు.'అని ఓ పీసీబీ అధికారి తెలిపాడు. ఈ వరుస పరాజయాల నేపథ్యంలో పాకిస్థాన్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్‌ను తప్పించాలనే యోచనలో పీసబీ ఉన్నట్లు తెలుస్తోంది. సర్ఫరాజ్ అహ్మద్ స్థానంలో పరిమిత ఓవర్ల కోచ్ మైక్ హెస్సెన్‌కే టెస్ట్ టీమ్ బాధ్యతలు కూడా అప్పగించనున్నారని ప్రచారం జరుగుతోంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే మూడో టెస్ట్‌కు ముందే ఈ నిర్ణయం వెలువడనుందని జియో న్యూస్ పేర్కొంది.

# వైభవ్ సూర్యవంశీ చేజారిన శతకం


టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ (81 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 92)తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. దులీప్ ట్రోఫీ 2026లో ఈస్ట్ జోన్‌కు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు.బెంగళూరులోని బీసీసీఐ సీఓఈ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ.. వన్డే తరహా బ్యాటింగ్‌తో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తన ఫియర్‌లెస్ బ్యాటింగ్‌తో మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌ను తలపించాడు. తనకే సాధ్యమైన భారీ సిక్సర్లతో బౌలర్లకు చుక్కలు చూపించాడు.42 బంతుల్లోనే 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో అర్ధశతకం పూర్తి చేసుకున్న వైభవ్.. ఫాస్టెస్ట్ సెంచరీ దిశగా సాగాడు. కానీ హర్ష్‌దూబే బౌలింగ్‌లో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. బౌండరీ లైన్‌పై అర్షద్ ఖాన్ అద్భుతమైన క్యాచ్ అందుకోవడంతో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్ ముగిసింది. 8 పరుగుల దూరంలో సెంచరీ చేజారడంతో వైభవ్ సూర్యవంశీ తీవ్ర అసహనానికి గురయ్యాడు. మైదానం వీడే క్రమంలో బ్యాట్‌ను బలంగా నేలకు కొట్టి అసహనం వ్యక్తం చేశాడు. దులీప్ ట్రోఫీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో హాఫ్ సెంచరీ బాదిన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్రకెక్కాడు. 15 ఏళ్ల 175 రోజుల వయసులో వైభవ్ ఈ ఘనత సాధించి 57 ఏళ్ల రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. 1969లో లక్ష్మణ్ సింగ్ 16 ఏళ్ల 23 రోజుల వయసులో దులీప్ ట్రోఫీలో హాఫ్ సెంచరీ బాదగా.. ఆ రికార్డ్‌ను తాజాగా వైభవ్ సూర్యవంశీ అధిగమించాడు. అభిమన్యు ఈశ్వరన్‌తో కలిసి తొలి వికెట్‌కు వైభవ్ 161 పరుగులు జోడించాడు. కానీ అతను ఔటైన తర్వాత ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. మరో 105 పరుగులు మాత్రమే జోడించి 57 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. అభిమన్యు ఈశ్వరన్(69) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సెంట్రల్ జోన్ బౌలర్లలో హర్ష్ దూబే(4/66) నాలుగు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్, ఆర్యన్ పాండే మూడేసి వికెట్లు పడగొట్టారు. దాంతో ఈస్ట్ జోన్‌కు ఒక్క పరుగు కూడా ఆధిక్యం దక్కలేదు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సెంట్రల్ జోన్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 3 వికెట్లకు 45 పరుగులు చేసింది. కునాల్ చండేలా(2), ఆర్యన్ జుయాల్(8), రజత్ పాటిదార్(5) విఫలమవ్వగా.. క్రీజులో అమన్ మోకడే(23 బ్యాటింగ్), ఆర్యన్ పాండే(4 బ్యాటింగ్)లు ఉన్నారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సెంట్రల్ జోన్.. 80.1 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. రింకూ సింగ్(88 బంతుల్లో 8 ఫోర్లతో 60) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఆర్య జుయల్(113 బంతుల్లో 6 ఫోర్లతో 46) హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్(3/56), అభిజిత్ సర్కార్(3/38) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, మహమ్మద్ కౌనైన్ రెండేసి వికెట్లు తీసారు.




# హార్దిక్, నితీష్ రెడ్డి రీఎంట్రీ!

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ గెలిచిన భారత్.. మళ్లీ వైట్ బాల్ ఫార్మాట్‌కు సిద్దమైంది. సొంతగడ్డపై సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభమయ్యే మూడు టీ20ల సిరీస్‌లో ఆతిథ్య అఫ్గానిస్థాన్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ సిరీస్ ఆడే భారత జట్టును బీసీసీఐ ఇంకా ప్రకటించలేదు. అజిత్ అగార్కర్ సారథ్యంలో సెలెక్షన్ కమిటీ.. టీమ్ ఎంపికపై ఫోకస్ పెట్టింది. మరో రెండు రోజుల్లో జట్టును ప్రకటించే అవకాశం ఉంది. గాయాలతో జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ)లో ఉన్న సంగతి తెలిసిందే. వాషింగ్టన్ సుందర్ సీవోఈలో ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం అతను చెన్నైలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. మరోవైపు జస్‌ప్రీత్ బుమ్రా పూర్తిగా కోలుకున్నా.. అతని విషయంలో టీమ్‌మేనేజ్‌మెంట్ ఆచితూచి వ్యవహరిస్తోంది. భవిష్యత్తులో కీలక టెస్ట్ టెస్ట్ సిరీస్‌లు ఉన్న నేపథ్యంలో అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌కు బుమ్రాను దూరంగా ఉంచే అవకాశాలు ఉన్నాయి. 'అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్ కోసం జట్టు ఎంపికపై సెలెక్షన్ కమిటీ ఫోకస్ పెట్టింది. గాయాల నుంచి కోలుకొని ఫిట్‌నెస్ సాధించే ఆటగాళ్లను పరిగణనలోకి తీసుకుంటారు. నితీష్ కుమార్ రెడ్డి, హార్దిక్ పాండ్యా చాలా రోజుల నుంచి సీఓఈలో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA



# షూటింగ్ సెట్‌లోకి అడుగుపెట్టిన రష్మిక

షూటింగ్‌లో గాయపడిన నటి రష్మిక కోలుకున్నారు. తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఇంట్లో విశ్రాంతి తీసుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 'తిరిగి షూట్‌కు వెళ్తున్నా. కానీ, ఈ క్షణాలను మాత్రం కచ్చితంగా మిస్ అవుతాను' అంటూ వరలక్ష్మి వ్రతం చేస్తోన్న ఫొటోలతో పాటు.. ఇంట్లో తాను ఆడుకున్న పజిల్ చిత్రాలను షేర్ చేశారు. ఎట్టకేలకు రష్మిక తిరిగి సెట్‌లోకి వెళ్లడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఆమెకు జాగ్రత్తలు చెబుతూ.. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు. 'మైసా' చిత్రీకరణ సమయంలో రష్మిక గాయపడ్డారు. షూటింగ్‌లో భాగంగా ఓ పాటకు డ్యాన్స్ చేస్తుండగా తుంటి భాగంలో బలమైన గాయమైంది. ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో రష్మిక ఇంట్లో ఉండి తరచూ తన హెల్త్ అప్‌డేట్‌లతో పాటు, తాను చేస్తోన్న పనులను అభిమానులతో పంచుకుంటూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారు.

# విడుదలకు రెడీ అవుతున్న సర్దార్-2

కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'సర్దార్ 2' ఒకటి. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా.. గతంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న 'సర్దార్' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోంది. మొదటి భాగంలో ఏజెంట్‌గా కార్తీ చేసిన యాక్షన్, డిఫరెంట్ గెటప్‌లు ప్రేక్షకులను మెప్పించడంతో.. సీక్వెల్‌పై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా 'సర్దార్ 2'కు సంబంధించి మేకర్స్ కీలక అప్డేట్ ఇచ్చారు. సినిమా తెలుగు వెర్షన్‌కు సంబంధించిన ట్రైలర్, ఆడియోను విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో కార్తీ అభిమానుల్లో సందడి మొదలైంది. 'సర్దార్ 2'పై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంది. ఇప్పుడు తెలుగు ట్రైలర్ విడుదల కానుండటంతో సినిమాకు సంబంధించిన కథ, కార్తీ పాత్ర, యాక్షన్ సన్నివేశాలు, విలన్ క్యారెక్టర్‌పై మరింత క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ముఖ్యంగా మొదటి భాగంలో కార్తీ ఏజెంట్ పాత్రకు మంచి స్పందన రావడంతో.. రెండో భాగంలో ఆ పాత్రను దర్శకుడు ఏ స్థాయిలో చూపించారనే విషయంపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై బజ్ మరింత పెరుగుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'సర్దార్'లో కార్తీ విభిన్న గెటప్‌లలో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ఏజెంట్ పాత్ర సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడు అదే పాత్రను కొనసాగిస్తూ 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సీక్వెల్‌లో కథ మరింత విస్తృతంగా ఉండబోతుందని, యాక్షన్‌తో పాటు స్పై థ్రిల్లర్ అంశాలకు ప్రాధాన్యత ఉంటుందని తెలుస్తోంది. మొదటి భాగంతో పోలిస్తే రెండో భాగాన్ని మరింత భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు చిత్ర బృందం చెబుతోంది. ఈ సినిమాలో విలన్ పాత్రలో విలక్షణ నటుడు ఎస్‌జే సూర్య నటిస్తున్నారు. ఆయనకు ఉన్న ప్రత్యేకమైన నటన శైలికి తగ్గట్టుగా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌ను డిజైన్ చేసినట్లు సమాచారం.కార్తీ, ఎస్‌జే సూర్య మధ్య జరిగే పోరాటం సినిమాకు కీలకంగా ఉండబోతుందని టాక్. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ట్రైలర్‌లో విలన్ పాత్రను ఎంతవరకు రివీల్ చేస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.'సర్దార్ 2'లో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కార్తీతో ఆమె కాంబినేషన్ సినిమాకు మరో ఆకర్షణగా నిలవనుంది. యాక్షన్, థ్రిల్లర్ అంశాలతో పాటు సినిమాలో ఎమోషనల్, కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. 'సర్దార్ 2' చిత్రాన్ని 2026 సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# శ్రీవిష్ణు కొత్త మూవీ ప్రారంభం

వైవిధ్యమైన కథలు, వినోదాత్మక చిత్రాలతో ప్రేక్షకులను అలరించే కథానాయకుడు శ్రీవిష్ణు. ఇప్పుడాయన మరో ఆసక్తికరమైన కథను ప్రేక్షకులకు అందించేందుకు సిద్ధమయ్యారు. సన్నీ సంజయ్ దర్శకత్వంలో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త సినిమా ప్రకటన వచ్చింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై హారిక సూర్యదేవర నిర్మిస్తున్న కొత్త మూవీ షూటింగ్ సోమవారం మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం గ్లింప్స్‌ను పంచుకుంది. 'ఇది మనందరి కథ. అందిలాగే నా కథ' అంటూ శ్రీ విష్ణు తన కథను చెబుతున్న విధానం అలరిస్తోంది. 'మరుగేలరా.. ఓ రాఘవ' అంటూ నేపథ్యంలో త్యాగరాజ కృతి వినిపించారు.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434